

శుక్రవారం జరగనున్న స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా నల్లగొండ పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ముస్తాబు చేసిన స్టేజీ



వేడుకలకు ముస్తాబు చేస్తున్న శకటం



గ్రౌండ్‌ను సిద్ధం చేస్తున్న సిబ్బంది



కర్రలు కడుతున్న కూలీ

క్లుప్తంగా

విష జ్వరాలపై సర్వే

చిట్యాల: మండలంలోని ఏపూరు గ్రామంలో విష జ్వరాలపై వైద్య ఆరోగ్య, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు గురువారం సర్వే నిర్వహించారు. ఆ గ్రామంలో ఇటీవల డెంగ్యూ కేసు నమోదు కావడంతో అప్రమత్తమైన అధికారులు గ్రామంలో 50 ఇళ్లల్లో సర్వే చేశారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ప్రదీప్‌బాబు, చిట్యాల ఎంపీడీఓ జయలక్ష్మీ, వెలిమినేడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహ, పంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ సస్పెన్షన్

నార్కట్‌పల్లి: చెరువుగట్టు గ్రామంలో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వంశీధర్‌రావును సస్పెండ్ చేసినట్లు ఆలయ ఈఓ నవీన్‌కుమార్ తెలిపారు. గత నెల చివరి వారంలో ఆలయంలోని కార్యనిర్వాహక అధికారి కార్యాలయం ఎదుట వంశీధర్‌రావు మొదటి భార్యను, వంశీధర్‌రావు అతడి రెండో భార్య, మరికొందరు కలిసి కొట్టారు. దీంతో మొదటి భార్య ఈ నెల 6వ తేదీన నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్‌ఐ క్రాంతికుమార్ కేసు నమోదు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గురువారం వంశీధర్‌రావును సస్పెండ్ చేసినట్లు ఈఓ నవీన్‌కుమార్ తెలిపారు.

దివ్యాంగులకు వితరణ

శాలిగౌరారం: మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామంలో మూగవారు, వృద్ధులైన అక్కాతమ్ముడు జిల్లోజు పూలమ్మ, జిల్లోజు రాములుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుల్తాన్ యల్లయ్య సొంతత ఖర్చులతో గురువారం 50 కిలోల బియ్యం, సీలింగ్‌ఫ్యాన్, చార్జింగ్ విద్యుత్‌లైట్ అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గైగుళ్ళ అవిలయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కాంచాని నాగరాజు, సంతోష్‌కుమార్, బయ్య వీరయ్య, శీలం ప్రభాకర్, ఏసు, సత్తయ్య, రాజయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చండూరు : మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు గురువారం చండూరు మున్సిపాలిటీ ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, కోమటి వీరేశం, బూతరాజు శ్రీహరి, బోడా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి

శాలిగౌరారం: తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతిచెందాడు. ఈ ఘటన శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలో గురువారం సాయంత్రం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆకారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు కారింగుల శ్రీనివాసులు(45) రోజుమాదిరిగా గురువారం సాయంత్రం కల్లు గీసేందుకు గ్రామ సమీపంలోని ఓ రైతు వ్యవసాయ భూమిలోని తాటి చెట్టు ఎక్కాడు. కల్లు తీసే క్రమంలో కాలు జారి కిందపడ్డాడు. ఆ సమయంలో కొంత దూరంలో ఉన్న ఆ భూమి యజమాని కిందపడటాన్ని గమనించి వెంటనే శ్రీనివాసులు కుటుంబ సభ్యులు, గ్రామస్తులకు సమాచారం అందించాడు. గాయాలపాలై అపస్మారకస్థితిలో ఉన్న శ్రీనివాసులును కుటుంబ సభ్యులు 108 వాహనంలో నకిరేకల్ ప్రభుత్వాస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

ప్రత్యేక అలంకరణలో రేణుకా ఎల్లమ్మ



రేణుకా ఎల్లమ్మ అమ్మవారు

కనగల్: శ్రావణమాసం సందర్భంగా దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గురువారం అర్చకులు అమ్మవారికి మొక్కుబడి కల్యాణం నిర్వహించారు. మహిళా భక్తులు మొక్కుబడి కల్యాణంలో పాల్గొని అమ్మవారికి చీరె, సారె, ఒడి బియ్యం కట్న కానుకలు సమర్పించారు. ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈఓ అంబటి నాగిరెడ్డి అర్చకులు పాల్గొన్నారు.

వైభవంగా బోనాల వేడుకలు

బోనాల వేడుకలను గురువారం పలు మండలాల్లో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలను అందంగా అలంకరించి తలపై పెట్టుకుని డప్పుచప్పుళ్లు, పోతురాజుల విన్యాసాల మధ్య గ్రామ దేవతల ఆలయాలకు చేరుకున్నారు. ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి బోనం నైవేద్యంగా సమర్పించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



నకిరేకల్ : బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న మహిళలు



నకిరేకల్ : పోతురాజుల విన్యాసాలు



కట్టంగూర్ : బోనాలను తీసుకెళ్తున్న మహిళలు



నార్కట్‌పల్లి : ఏపీ లింగోటంలో బోనాలు తీసుకెళ్తున్న మహిళలు



నకిరేకల్ : అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



తిప్పర్తి : సిలార్‌మియాగూడెంలో..



నకిరేకల్ : కంఠమహేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూజలు



కనగల్: బోనాలతో వస్తున్న మహిళలు



నకిరేకల్ : బోనాలతో వస్తున్న ఎమ్మెల్యే సతీమణి పుష్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత



మర్రిగూడ : శివన్నగూడెంలో పెద్దమ్మ తల్లి ఆలయం వద్దకు బోనాలతో వెళ్తున్న మహిళలు



శాలిగౌరారం: ఆకారంలో బోనాలతో మహిళలు



కేతేపల్లి : బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు

నీలగిరిలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి

- రూ.5.50 కోట్ల నిధులు మంజూరు
- నేడు శంకుస్థాపన చేయనున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలోని డీవీకే రోడ్ సెయింట్ ఆల్ఫాన్సెస్ హైస్కూల్ వద్ద రద్దీ భారీగా ఉంటుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ స్కూల్ జాతీయ ప్రధాన రహదారిపై ఉండడంతో రోడ్డు దాటడానికి విద్యార్థులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో రోడ్డు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోందని పలువురుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ ప్రదేశంలో రూ.5.50 కోట్లతో పాదచారుల వంతెన (లిఫ్ట్, ఎలివేటర్) నిర్మాణం చేపడతామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గతంలో ప్రకటించారు.

నల్లగొండలో తొలి ఫుట్ ఓవర్ బ్రిడ్జి

నల్లగొండ పట్టణంలో డీవీకే రోడ్డులోని సెయింట్ ఆల్ఫాన్సెస్ హైస్కూల్ ప్రాంతంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శుక్రవారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. నీలగిరి పట్టణంలో తొలి ఫుట్ ఓవర్ బ్రిడ్జి కూడా ఇదే కావడం విశేషం.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన బీజేపీ

నల్లగొండ: బీజేపీ దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. గురువారం నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి ఎన్జీ కళాశాల వరకు ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దొంగ ఓట్లన్నీ బీజేపీ నాయకులే నమోదు చేయించారని ఆరోపించారు. ఆధారాలతో సహా రాహుల్ గాంధీ వీటిని బయటపెట్టినా కేంద్ర ఎన్నికల సంఘం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట మహిళా ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప, గాజుల సుకన్య, నాంపల్లి భాగ్య, సురెడ్డి సరస్వతి, ఎగ్గడి సుజాత, షేక్ జాను, జక్కలి లలిత, బొడ్డుపల్లి జానకి మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న మహిళా నాయకురాళ్లు

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి పీఏసీఎస్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన లాకర్ స్ట్రాంగ్ రూంను గురువారం డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనకు తెలియజేస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ రాజమల్లు, వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు, మాజీ ఎంపీటీసీ దుబ్బ పద్మకుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



లాకర్ రూంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

విద్యార్థులకు టై, షూ, బెల్టులు అందజేత

చిట్యాల: వెలిమినేడు గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు పీఎంశ్రీ నిధులతో ఏర్పాటు చేసిన బెల్టులు, టైలు, షూ సాక్స్‌లను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాస్ అందజేశారు. అదేవిధంగా వట్టిమర్తి పాఠశాల విద్యార్థులకు ఆ గ్రామ ఉద్యోగ సంఘం సభ్యుడు జహీరుద్దిన్ సహకారంతో ఏర్పాటు చేసిన టైలు, బెల్ట్‌లను, బ్యాడ్జీలను ప్రధానోపాధ్యాయురాలు జానకి అందజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని దామెరభీమనపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రముఖ మోటివేషన్ స్పీకర్, నటుడు, నిర్మాత బెల్లి జనార్దన్ గురువారం స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంజీవరావు, ఉదావత్ లచ్చిరాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు వితరణ

మర్రిగూడ : మండలంలోని రాంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థి, ప్రస్తుత ఉపాధ్యాయుడు కోరెంక యాదయ్య తన తల్లిదండ్రులు ఎలమ్మ–నర్సింహ జ్ఞాపకార్థం విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించాలనే ఉద్దేశంతో గురువారం రూ.30వేలు, అందజేశారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాడిగ అంజయ్య విద్యార్థులకు బూట్లు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు రత్నకుమారి టై, బెల్టులు, రిబ్బన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ప్రజల్లో జాతీయ భావం పెంచడమే లక్ష్యం



నార్కట్‌పల్లి: 70 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నార్కట్‌పల్లి: ప్రజల్లో జాతీయ భావాన్ని పెంచడమే లక్ష్యంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంత రెడ్డి శ్రీదేవిరెడ్డి తెలిపారు. గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో 70 మీటర్ల జాతీయ జెండాతో నిర్వహించిన తిరంగా ర్యాలీకి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్‌ఐ క్రాంతికుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్, పాల్వాయి భాస్కర్‌రావు, మునుకుంట్ల గణేశ్, బిల్లకంటి శ్రీకాంత్, నోము నాగరాజు, నరసింహ, రామలింగం, వడ్డెగోని రామలింగం, రమేష్, శివ, పల్లెర్ల నాగరాజు, బండారు రమేష్, నీలం శివరాం తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : హర్‌ఘర్ తిరంగాలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్ అన్నారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో కుమార స్వామి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, గ్యార గోపాల్, పందుల రాములుగౌడ్, నాగరాజు, మహేష్, అర్జున్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామంలో గురువారం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు బుడిగె సైదులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభలను విజయవంతం చేయాలి

నల్లగొండ టౌన్: మల్కాజిగిరి జిల్లాలో ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు జరిగే సీపీఐ రాష్ట మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి, ఎంఎల్‌సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఆయన గురువారం నల్లగొండలోని మఖ్దూమ్ భవన్‌లో ఏర్పాటు చేసిన సీపీఐ సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, పబ్బు వీరస్వామి, గిరిజ రామచంద్రం, బొల్గురి నర్సింహ, టి. వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య, టి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నల్లగొండ టౌన్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం నల్లగొండలోని సీపీఐ కార్యాలయంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు మౌలానా అక్బర్ ఖాన్ సాబ్ ఆధ్వర్యంలో తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహీం వినతి పత్రం అందజేశారు. 45 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి కార్మిక పెన్షన్ ఇవ్వాలని కోరారు. రాయి కొట్టే కార్మికుడికి ఏదైనా ప్రమాదం జరిగితే మెడికల్ ఖర్చులు ప్రభుత్వమే భరించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ లతీఫ్ , షేక్ అలీ, షేక్ లతీఫ్ బాషా తదితరులు ఉన్నారు.

విభజన విభీషక స్మృతి దివస్

నల్లగొండ టూటౌన్: జిల్లాకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం విభజన విభీషక స్మృతి దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ మతాన్ని అడ్డం పెట్టుకుని భారతదేశాన్ని ముక్కలుగా చేసి విభజించి హిందువుల ప్రాణాలను బలి తీసుకుంది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. సమావేశంలో గోలి మధుసూదన్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పల్లెబోయిన శ్యాంసుందర్ , చింత ముత్యాలరావు, పోతెపాక లింగస్వామి, ఫకీర్ మోహన్ రెడ్డి, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి , ఓరుగంటి వంశీ, గడ్డం మహేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బూరుగు అంజయ్యకు నివాళి

కట్టంగూర్ : తెలంగాణ సాయుధ పోరాటయోధుడు బూరుగు అంజయ్య 22వ వర్ధంతిని గురువారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మండలంలోని ఈదులూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య విగ్రహానికి జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

వీధిలైట్ల ఏర్పాటు

చిట్యాల: పట్టణంలోని అరవై ఐదో నంబరు జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నందున వాహనాలన్నీ సర్వీస్ రోడ్డు మీదగా వెళుతున్నాయి. దీంతో సర్వీస్ రోడ్డులో రాత్రి సమయాల్లో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రహదారి నిర్వహణ అధికారులు గురువారం వీధిలైట్లను ఏర్పాటు చేశారు.

జేసీబీ, ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కనగల్: మండలంలోని బోయినపల్లి గ్రామ వాగులో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు చేస్తున్న జేసీబీ, ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కనగల్ ఎస్‌ఐ కె. రాజీవ్‌రెడ్డి తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు.

విద్యార్థుల ఎంపిక

నల్లగొండ టూటౌన్ : తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలకు 2025–26 విద్యా సంవత్సరానికి జిల్లా నుంచి 14 మంది విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అక్బర్ అలీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాలకు 60 సీట్లకుగాను జిల్లాకు చెందిన వారే 14 మంది ఎంపిక అవడం గొప్ప విషయం అని తెలిపారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

నకిరేకల్ : మండలంలోని తాటికల్ గ్రామంలో గల శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ గురువారం రూ.10 వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో చనగాని సుధాకర్, పోలగోని లింగయ్య, పోలగోని వెంకటేష్, జ్యోతిబసు, అంజి, చనగాని నాగరాజు, నర్సింగ్ మహేష్, మాదగోని రవీందర్, నూకల జానయ్య, సిరికొండ శివాజీ, పోలగోని శ్రీనివాస్, మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థినికి చేయూత

రామగిరి (నల్లగొండ): నల్లగొండలోని ది మాస్టర్స్ హైస్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన పులిజాల రశ్మిత స్కూల్ ఫీజుకు డబ్బులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతోంది. ఆ కుటుంబ పరిస్థితి తెలుసుకున్న శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ అధ్యక్షుడు సిరిప్రగడ శ్రీనివాసశర్మ గురువారం రూ.10 వేలను విద్యార్థిని తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో రుద్రాక్ష నరసింహ, ఏల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నానో యూరియాపై అవగాహన

మునుగోడు: నానో యూరియా వినియోగించడం వల్ల పంటలకు మేలు కలుగుతుందని ఏఓ పద్మజ అన్నారు. గురువారం మునుగోడు ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో రైతులకు నానో యూరియాపై అవగాహన కల్పించారు.

తిప్పర్తి : రైతులు యూరియా, డీఏపీ ఎరువులకు బదులుగా నానో యూరియా, నానో డీఏపీ వాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి సన్నిరాజు రైతులను కోరారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని సహకార సంఘం వద్ద రైతులకు అవగాహన కల్పించారు.

శాలిగౌరారం: రైతులు పంటల సాగులో ద్రవరూప ఎరువుల వినియోగంతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ సౌమ్యశృతి అన్నారు. మండల కేంద్రంలో గురువారం రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నల్లగొండ: పట్టణంలోని సాగర్ ఎక్స్‌రోడ్డు వద్ద గల శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. కృష్ణుడు, గోపికల వేషధారణలో విద్యార్థులు అలరించారు. విద్యార్థులు ఉట్లు కొట్టారు. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్లు సీహెచ్ యాదయ్య, గడ్డం త్రిమూర్తి, యాస శ్రీనివాస్ రెడ్డి, కె.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ధనుంజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నల్లగొండ: పట్టణంలోని షేర్ బంగ్లా వద్ద ఉన్న మాల్ బౌలి ప్రభుత్వ ప్రాథమిక బాలికల ఉర్దూ మీడియం పాఠశాలలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. కోలాటం, ఆటపాటలు, నృత్యాలతో అలరించారు. అనంతరం విద్యార్థులు ఉట్లు కొట్టారు. ఈ వేడుకల్లో హెడ్మాస్టర్ ఎండీ.యూసుఫ్, ఉపాధ్యాయులు హబీబ్ , రెహమాన్, జుబేర్, యాలాద్రి, సుశీల, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నల్లగొండ: ఉట్టి కొడుతున్న విద్యార్థి

కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

నల్లగొండ టౌన్: డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద సెప్టిక్ ట్యాంక్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ.సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. గురువారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కుంగిపోయిన ట్యాంకును పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో అవుట రవీందర్, తుమ్మల పద్మ, గాదె నర్సింహ, సలివోజు సైదాచారి, గంజి రాజేష్, గిరిజ, విశాలాక్షి, లాజర్, రజిని, గౌసియా, జయమ్మ, ఫాతిమా, విజయలక్ష్మి, కోట లక్ష్మమ్మ పాల్గొన్నారు.



కుంగిన ట్యాంకును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు